## బేబీ సినీ నిర్మాత, దర్శకులపై కేసు నమోదు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11: బేబీ సినీ నిర్మాత, డైరెక్టర్లపై రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. సినిమాటోగ్రాఫర్, షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ షిరిన్ శ్రీరాం తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో షిరిన్ శ్రీరాం కేఫ్ బ్యానర్‌ను నమోదు చేసుకున్నారు. తాను రాసిన ఓ కథకు 'కన్నా ప్లీజ్'గా నామకరణం చేశారు. తనకు పరిచయమైన సాయి రాజేశ్ నీలం అలియాస్ స్టీవెన్ శంకర్ ద్వారా కథను 2017లో 'అమృత' బ్యానర్‌పై ప్రేమించొద్దుగా మార్చారు. అదే కథను బేబీగా మార్చిన సాయి రాజేశ్.. ఆ కథను తానే రాశానని నిర్మాత శ్రీనివాస్ కుమార నాయుడు అలియాస్ ఎస్‌కేఎస్‌కు వివరించారు. 2023, జూలై 14న బేబీ సినిమా విడుదలైంది. బేబీ సినిమా నిర్మాతగా శ్రీనివాస్ కుమార నాయుడు, దర్శకుడుగా సాయిరాజేశ్ నీలం వ్యవహరించారు. తాను రాసిన కథను బేబీగా మార్చి అమ్మివేశారని, తనను మోసం చేశారని షిరిన్ శ్రీరాం రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు నిర్మాత, దర్శకుడు శ్రీనివాస్ కుమార నాయుడు, సాయి రాజేశ్‌పై ఐపీసీ 420 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

यूनियन बैंक Union Bank of India
అల్వాల్ శాఖ (10832), బాటియా టెకం, మొదటి అంతస్తు, ఎంటర్ క్రిష్ణ రోడ్, సాయినగర్, అల్వాల్, సికింద్రాబాద్-500015
తేది 10.02.2024 ఈ దిన పత్రికలో ప్రచురించబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటనకు సవరణ
పైన తెలిపిన ప్రకటనలో రుణగ్రహీత పేర్లు: శ్రీ షేక్ అహ్మద్ మొహిద్దీన్ & శ్రీమతి గౌసియా బేగం సంబంధించి ఇ-వేలం తేది మరియు సమయం: 28.02.2024, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు మరియు బయానా దాఖలుకు చివరి తేది ఇ-వేలం ప్రారంభం రోజున లేదా ఆలోగా అని దయచేసి చదువుకోగలరు. సదరు ప్రకటనలో నియమ నిబంధనలలో ఎట్టి మార్పు లేదు.
అధీకృత అధికారి



భూకబ్జా కేసులో అరెస్టయిన నిందితులు

## భూకబ్జాదారుల అరెస్టు

దుండిగల్, ఫిబ్రవరి 11: నకిలీ పత్రాలు తయారు చేసి, భూకబ్జాలకు పాల్పడుతున్న నిందితులను దుండిగల్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బెంగళూరు నివాసి కృష్ణమూర్తికి గండిమైసమ్మ సమీపంలోని దొమ్మరపోచంపల్లిలో 300 గజాల స్థలం ఉన్నది. స్థలానికి సంబంధించిన పాత డాక్యుమెంట్ల వివరాలు సేకరించిన కొందరు.. ఆ స్థలం ఆక్రమణకు తెరలేపారు. ఇందుకోసం లేఅవుట్ చేసిన వ్యక్తి పేరిట నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి.. తమపేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇటీవల ఆ పత్రాలతో భూమిని అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా.. విషయం తెలుసుకున్న కృష్ణమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో భూకబ్జాకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేశారు. నిందితులు కవాడిగూడ నివాసి సయ్యద్ ఆజం అలీ (47), మహ్మద్ మాజిద్ ఖాన్ (24), దుండిగల్‌కు చెందిన మహ్మద్ బాబాఖాన్(58) యూసఫ్‌గూడకు చెందిన సయ్యద్ ముజీబుల్లాఖాద్రీ (34), బీరాంగూడ నివాసి చౌదరి సతీశ్ బాబు(36), శేరిలింగంపల్లి నివాసి తెల్లాపురం విజయ్‌కుమార్(35)ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపారు. భూకబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

### నకిలీ ఒప్పంద పత్రాలతో..

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11: నకిలీ ఒప్పంద పత్రాలతో భూకబ్జాకు పాల్పడ్డ నిందితులను పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ కథనం ప్రకారం.. దూలపల్లి సర్వే నంబరు 155లో సింగిరెడ్డి శంకర్‌రెడ్డికి 889 గజాల స్థలం ఉన్నది. ఈ స్థలంపై దూలపల్లికి చెందిన అన్నదమ్ముళ్లు దుర్గం రజనీకాంత్‌గౌడ్ (37), దుర్గం శ్రీకాంత్‌గౌడ్ (35) కన్నేశారు. యజమానిని సంప్రదించకుండానే తమకు లీజు ఒప్పందం చేసిట్టుగా పత్రాలు సృష్టించారు. ఆపై స్థలాన్ని స్వాధీనం చేసుకుని.. స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి కబ్జాకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న స్థలం యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి విచారించారు. నకిలీ పత్రాలతోనే నిందితులు కబ్జాకు పాల్పడినట్టు తేలడంతో.. వారిద్దరినీ రిమాండ్‌కు పంపారు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. నిందితులు గతంలో కూడా ఈ తరహా నేరాలకు పాల్పడినట్టు పోలీసులు వెల్లడించారు.

# వేగంగా సైబర్ కేసుల దర్యాప్తు

**టెక్నికల్, ఫైనాన్షియల్, దర్యాప్తు బృందాల ఏర్పాటు.. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ**

సిటీబ్యూరో, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరాలను మెరుపు వేగంతో దర్యాప్తు చేస్తే.. నేరగాళ్లను పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు అవకాశం ఉంటుందని నగర పోలీసులు భావిస్తున్నారు. ఇందుకు తగిన కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. టెక్నికల్, ఫైనాన్స్ టీమ్‌లతో పాటు ఇతర రాష్ర్టాలలో నిరంతరం దర్యాప్తు బృందాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. బాధితులు జరిగిన మోసాన్ని గుర్తించేందుకు రోజులు, నెలలు పడుతుంది. గుర్తించిన తరువాత పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు మరింత సమయం పడుతుంది. ఈ సమయం సైబర్ నేరగాళ్లకు కలిసి వస్తోంది. బాధితులు ఫిర్యాదు చేసిన తరువాత.. వారిచ్చిన సమాచారంతో భిన్న కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

### ఎక్కడున్నా..

సాంకేతికంగా, బ్యాంకింగ్ ఖాతాల పరిశీలిస్తున్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతున్న పోలీసులు.. నిందితులను కట్టడి చేస్తున్నారు. నిందితులు ఏ రాష్ట్రంలో ఉన్నా.. అక్కడికి వెళ్లి పట్టుకుంటున్నారు. ఇతర రాష్ర్టాల్లో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ఉన్నతాధికారులు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో కేసుల దర్యాప్తులో వేగం పెరుగుతుందని భావిస్తున్నారు.

### ఇలా చేస్తారు..!

- సైబర్‌క్రైమ్ జరిగిందంటే వెంటనే బాధితులు 1930కు సమాచారం ఇవ్వాలి. ఆ తరువాత సైబర్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేస్తారు. ఈ కేసు నమోదు కావడంతోనే నిందితులు వాడిన ఫోన్ నంబర్లు, ఇంటర్‌నెట్‌కు సంబంధించిన వివరాలు విశ్లేషించేందుకు ఒక బృందానికి పంపిస్తారు. మరో బృందం.. బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక లావాదేవీలు జరిగిన తీరు, ఏయే ఖాతా నుంచి ఏ ఖాతాలోకి నగదు బదిలీ అయ్యింది.. చివరకు ఏ ఖాతాలోకి వెళ్లాయి.. ఎక్కడ డబ్బు డ్రా చేశారు.. తదితర అంశాలను వేగంగా గుర్తించేందుకు పనిచేస్తుంది.
- సైబర్‌నేరగాళ్లు ఎక్కువగా ఢిల్లీ పరిసర ప్రాంతాలు, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, పశ్చిమ బెంగాల్, యూపీ, బీహార్ నుంచి మోసాలు ఎక్కువగా చేస్తున్నారు. వీళ్లని గాలించేందుకు ఢిల్లీ పరిసరాల్లో ఒక బృందం అక్కడ పనిచేసే విధంగా చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం తరచూ ఢిల్లీకి ఆయా కేసుల దర్యాప్తులో భాగంగా బృందాలు వెళ్తుంటాయి. ఈ నేపథ్యంలో అక్కడ షిఫ్టుల వారీగా బృందాలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ట్రై పోలీస్ కమిషనరేట్లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నమోదయ్యే సైబర్‌నేరాల కోసం ఉపయోగపడే అవకాశం ఉంది. స్థానికంగా ఉండే అధికారులు ఎప్పటికప్పుడు ఢిల్లీలో ఉంటే బృందాలతో కేసుల దర్యాప్తుపై చర్చిస్తుంటారు. ఇక్కడ ఉండే సాంకేతిక బృందాలు, ఢిల్లీ పరిసరాల్లో ఉండే బృందాలు సమన్వయంతో పనిచేయడంతో వేగంగా కేసుల దర్యాప్తు పూర్తవుతుంది.
- మోసం జరిగిందో..! లేదో.! తెలుసుకొని నిర్ధారణకు వచ్చిన తర్వాతే కేసు నమోదు, నిందితుల కోసం గాలిస్తున్నారు. పక్కా ఆధారాలతో ముందుకు వెళ్లడంతో సైబర్‌నేరగాళ్లు భయపడుతున్నారు. దీంతో నేరాల సంఖ్య తగ్గడంతోపాటు నేరం చేసిన వారు కూడా వెంటనే పట్టుబడే అవకాశం ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.



### సైబర్‌నేరాల కట్టడిపై దృష్టి పెట్టాం..

నేడు ఇంటర్‌నెట్ అనేది ప్రతి ఒక్కరికీ నిత్యావసరంగా మారింది. అత్యాశకు పోయి చాలా మంది ఆర్థికంగా నష్టపోతున్నారు. సైబర్‌నేరాలను కట్టడి చేసేందుకు టెక్నికల్, ఫైనాన్షియల్‌కు సంబంధించిన విశ్లేషణ వేగంగా చేసే విధంగా బృందాలను ఏర్పాటు చేస్తున్నాం. దీనికి తోడు నిందితులను గుర్తించి, పట్టుకునే విధంగా యంత్రాంగాన్ని సిద్ధం చేస్తూ, ఢిల్లీ వంటి నగరాలలో నిరంతరం అక్కడ సిబ్బంది అందుబాటులో ఉండేలా చేయాలని ఆలోచిస్తున్నాం. ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న మూడు బృందాలు సమన్వయం చేసుకోవడంతో కేసులు త్వరగా పరిష్కారమవుతాయి. దీనిపై ఇంకా విశ్లేషణ చేయాల్సి ఉంది. సైబర్‌నేరాలను పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు తీసుకోవాల్సిన మరిన్ని చర్యలపై ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

– ఏవీ. రంగనాథ్, హైదరాబాద్, జాయింట్ సీపీ (క్రైమ్స్)





## వేర్వేరు ప్రమాదాలు.. ఇద్దరి మృతి

దుండిగల్, ఫిబ్రవరి 11: వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. షాపూర్‌నగర్ నివాసి శివకుమార్ (33) అత్తాపూర్‌లోని ఓ బేకరీలో పని చేస్తున్నాడు. ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై బాచుపల్లి వీఎన్‌ఆర్ విజ్ఞాన్‌జ్యోతి కాలేజీ వద్ద యూటర్న్ తీసుకునే క్రమంలో ఆగివున్న ఆటో ట్రాలీని వెనుక నుంచి ఢీకొన్నాడు. హెల్మెట్ లేకపోవడంతో తలకు తీవ్రగాయాలై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

### మరో ఘటనలో..

బాచుపల్లి శ్రీసాయినగర్ నివాసి కామేశ్వర్ రావు(54) శనివారం రాత్రి సమీపంలో ఉన్న కిరాణా దుకాణానికి బైక్‌పై వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తుండగా బైక్ అదుపు తప్పి గోడను ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించాడు. దీంతో పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# నచ్చిన నంబర్ కోసం..

- **వినూత్నంగా ఆలోచిస్తున్న వాహనదారులు**
- **రోజువారీ సాధారణ జాబితాలో లక్కీ నంబర్‌పై గురి**
- **వెయ్యి రూపాయలతో నచ్చిన నంబర్ సొంతం**

**రిజిస్ట్రేషన్ సైతం వాయిదా..!**

సిటీబ్యూరో, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ) : 'బండి ఖరీదు ఎంతైనా.. దానికి ఉండే నంబర్ ఫ్యాన్సీ కాకపోతే పెద్దగా ప్రభావం ఉండదు. ఖరీదు తక్కువైనా.. ఫ్యాన్సీ నంబర్ బోర్డుతో దర్శనమిస్తే ఆ క్రేజే వేరు. ఆ నంబర్ చూడగానే అందులో ఉండే వారు ధనవంతులనే అభిప్రాయానికి వచ్చేస్తారు.' ఇది సాధారణంగా ఫ్యాన్సీ నంబర్ల వాహనాలను చూసే వారి అభిప్రాయం. ఫ్యాన్సీ నంబర్ల కోసం చాలా మంది వాహనదారులు లక్షల రూపాయలు వెచ్చించి.. దక్కించుకుంటారు. అయితే, అతి తక్కువ ధరలో కూడా తమకు నచ్చిన నంబర్‌ను సొంతం చేసుకునేందుకు కొందరు వాహనదారులు రోజువారీగా ఉండే వంద నంబర్ల జాబితాను పరిశీలిస్తున్నారు. తమ నంబర్ ఏ రోజు వస్తుందో.. అని లెక్కలేసుకుని రిజిస్ట్రేషన్‌కు ముహూర్తం కుదుర్చుకుంటున్నారు. వెయ్యి రూపాయల ఫీజుతో తమకు ఇష్టమైన నంబర్‌ను దక్కించుకుంటున్నారు. అయితే, ఈ ప్రక్రియలో తమకు నచ్చిన నంబర్ కోసం వారు వాహన రిజిస్ట్రేషన్‌ను కొన్ని రోజులు సైతం వాయిదా వేసుకుంటున్నారు.

### ఇలా చేస్తున్నారు..

రాజు అనే వ్యక్తి జనవరి 1న కారు కొనుగోలు చేశాడు. అతడు తక్కువ ధరలో తనకు నచ్చిన నంబర్‌ను దక్కించుకోవాలని భావించాడు. ఈ క్రమంలో అతడు ప్రతిరోజు ఆర్టీఏ వెబ్‌సైట్‌లో సంబంధిత నంబర్ ప్రక్రియ ఎక్కడి నుంచి ప్రారంభమవుతుందో తెలుసుకున్నాడు. ప్రతి రోజు ఆర్టీఏ 90 నుంచి వంద నంబర్లను అందిస్తుంది. ఇందులో అతడికి కావాల్సిన నంబర్ ఏ రోజు వస్తుందో గుర్తించి.. ఆ ముందు రోజు స్లాట్ బుక్ చేసుకుని ఆ నంబర్‌ను వెయ్యి రూపాయల చార్జీతో దక్కించుకున్నాడు. ఇందుకోసం అతడు 30 రోజులు వెయిట్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడం విశేషం. అయితే, ఈ తత్కాల్ ప్రక్రియలో రెండు, మూడు నంబర్లను ఎంచుకుని.. అందులో ఒకటి సొంతం చేసుకునే వీలు ఉంటుంది. లక్కు కుదిరితే మొదటి ఆప్షన్ నంబర్ కూడా దక్కుతుంది. సాధారణంగా వాహనం కొనుగోలు చేశాక.. ఏడాది లోపు రిజిస్ట్రేషన్ ఎప్పుడైనా చేసుకోవచ్చు. నెల రోజులు పూర్తయితే రూ.25 ఫీజు ఉంటుంది. ఏడాది దాటితే ఆ వాహనం ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోలేదో ఆర్టీఓకు వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఆర్టీఓ ఆదేశాలనుసారం ఆలస్యం రుసుం కట్టించుకున్నాక.. ఆ వాహనం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారు. అయితే, నెల రోజుల లోపు వాహన రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే ఆ వాహనానికి ఇన్సురెన్స్ వర్తించదనే నిబంధనలు ఉంటాయి. ఈ క్రమంలో చాలా మంది నెల రోజుల లోపునే తమ వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకుంటుంటారు.





శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద కల్వర్టులో పడి దెబ్బతిన్న కార్లు

## ఎయిర్‌పోర్టులో కారు బీభత్సం

**ఆగివున్న కారును.. ఢీకొన్న మరో కారు.. పల్టీలు కొట్టిన రెండు కార్లు**

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 11 : శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆదివారం రెండు కార్లు ఢీకొన్నాయి. పోలీసుల కథనం ప్రకారం.. శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని ప్రధాన రోడ్డులో నిలబడి ఉన్న ఓ కారును వెనుక నుంచి మరో కారు బలంగా ఢీ కొట్టడంతో రెండ్లు కార్లు పల్టీలు కొడుతూ.. పక్కనే ఉన్న కల్వర్టులోకి దూసుకుపోయాయి. ఈ ప్రమాదంలో రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. వాహనాల్లో ఉన్న నాలుగురికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎయిర్‌పోర్టు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని.. గాయపడిన వారిన శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





## ప్రమాదమని తెలిసినా..

*నగరంలో వాహనదారులు రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ప్రమాదమని తెలిసినా.. యథేచ్ఛగా తిరుగుతున్నారు. బస్తీల్లోనే కాదు.. ప్రధాన రహదారులపై కూడా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్నారు. ఇంకొందరు ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేస్తూ ఇతర వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారు.*







## తాళాలు పగలగొట్టి చోరీ..

బంజారాహిల్స్, ఫిబ్రవరి 11: అమెరికాలో నివాసముంటున్న ఓ వ్యక్తికి చెందిన ఇంటి తాళాలు పగలగొట్టిన దుండగులు లోనికి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 14లోని నందినగర్ బీఎస్‌ఎన్‌ఎల్ ఆఫీసు పక్కన ఎండీ. రఫీక్ ఇల్లు ఉంది. రెండేళ్లుగా ఆయన అమెరికాలో ఉంటున్నాడు. నగరంలో ఉంటున్న అతడి స్నేహితుడు అనంత్ అప్పుడప్పుడూ వచ్చి ఇంటిని చూస్తుంటాడు. ఈ క్రమంలో ఆదివారం ఇంటి వద్దకు వచ్చిన అనంత్‌కు ఇంటి తాళాలు పగులగొట్టి కనిపించాయి. లోనికి వెళ్లి చూడగా.. సామగ్రి అంతా చిందరవందరగా పడి ఉన్నది. ఇంట్లో ఉండాల్సిన రెండు బంగారు ఉంగరాలు, చెవి కమ్మలు కనిపించలేదు. దీంతో ఆయన బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆటోను ఢీకొన్న కారు..

- నలుగురికి గాయాలు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 11: రాంగ్ రూట్‌లో వచ్చిన ఓ కారు.. ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బోయిన్‌పల్లి ఎస్సై రాజు కథనం ప్రకారం.. కొంపల్లికి చెందిన నీతిపూరి సుధాకర్ (36) సహాయ ఇంజినీరుగా పనిచేస్తున్నాడు. సుధాకర్ భార్యాపిల్లలతో కలిసి ఈ నెల 6న కాకినాడలోని తన బంధువు అశోక్ బాబు వివాహానికి వెళ్లాడు. ఆదివారం తిరుగు ప్రయాణంలో భాగంగా రైలులో సికింద్రాబాద్‌కు వచ్చి.. అక్కడి నుంచి ఉబర్ ఆటోలో కొంపల్లికి బయలు దేరాడు. బోయిన్‌పల్లిలోని పిల్లర్ నంబరు 33, 34 వద్దకు చేరుకోగానే.. రాంగ్ రూట్‌లో వచ్చిన కారు ఒక్కసారిగా ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో బోల్తా కొట్టింది. ఈ ఘటనలో సుధాకర్ భార్య శైలజా, ఇద్దరు పిల్లలతో పాటు ఆటో డ్రైవర్ మహ్మద్ జలీల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు.. గాయపడిన నలుగురిని కొంపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**BORE WELLS**
★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

**WATER PROOFING**
★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319706

**PACKERS & MOVERS**
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

**PEST CONTROL**
★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

**GOLD FINANCE**
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

**FINANCIAL SERVICES**
★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

**INVESTMENT**
★ప్రముఖ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ & INFRA కంపెనీకి పెట్టుబడి కావలెను. Monthly Returns & Land రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

**OLD AGE HOME**
★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

**TOURS & TRAVELS**
★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 12/05, 23/05 - చార్‌ధామ్; ★02/07 - అమరనాథ్; ★28/03, 25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం; ★25/03 - కామాఖ్య @ 9908844377. NT-313883

**PLOT FOR SALE**
★605 చ.గజాల ప్లాట్ (5 గుంటలు) కేవలం రూ. 3 లక్షలు మాత్రమే నారాయణఖేడ్‌లో. స్పాట్ రిజి॥, పాస్ బుక్, రైతుబంధు, PM కిసాన్. Cont: 8500664291. NT-319700
★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348
★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813
★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386
★కడ్తాల్ Nr. ఫార్మాసిటీ దగ్గరలో DTCP వెంచర్ గజం: 9,990/- యాదాద్రికి సమీపంలో గజం: 5,490/-, 8,990/- (DTCP), యాచారం దగ్గరలో DTCP Rs. 8,990/-. 25% పేమెంట్ చేసిన వారికి అన్ని వెంచర్లకు 10 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9908305232. NT-319707

**HMDA PLOTS**
★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

**LAND FOR SALE**
★అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్: 1 ఎకర @ బోనగిరి యాదాద్రి జిల్లా, నియర్ వివేరా హోటల్ ప్రక్కన. సంప్రదించండి: 9848031695, 6303237570. NT-313882
★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

**FLAT FOR SALE**
★2BHK W/F Ground Floor, 1137 Sft., 35.1 Sq.yds. UDS, Semi Gated 6yr. Old. Price-88LK, Slightly Negotiable @ Masjidbanda, Kondapur, Ph.No. 8978982622 & 9000321789. NT-319817

**HOUSE FOR SALE**
★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

**WANTED**
jobs Apply Now!
★Required Sales Representative for our Icecream/Kulfi Sales in Multiple Locations. Must have a Vehicle. Send your CV to pjayak@gmail.com. Ph: 9000463280. NT-319393
★శివశక్తి సినిమా థియేటర్, కాప్రా, ECIL నందు పని చేయుటకు స్టాఫ్ కావలెను. వివరాలకు ఫోన్: 8618232004. NT-3756
★పెట్టుబడి లేకుండా రోజుకు 4 గంటలు పని చేసి నెలకు 30 వేలపై సంపాదన కొరకు Insurance, Chits, Real Estate Agents, House Wifes, Rtd., Freshers also. M/F, P/F. సంప్ర: 9392164556. NT-319367

**టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్**
★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

**MACHINE FOR SALE**
★బ్రాండెడ్ సుగర్ కేన్ జ్యూస్ మెషీన్ సేల్ అండర్ వారంటీ 100% 304 స్టెయిన్‌లెస్ స్టీల్ & వేస్ట్ కలెక్షన్ బాక్స్‌తో అమ్మకానికి కలదు. 9841590596. NT-319821

**HOME TUTIONS**
★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

**CHANGE OF NAME**
★I, T Sudhakar R/o Vinayaka Fortune Towers, G1, Road Number 2, P&t Colony Medipally, Hyderabad 500039. Affidavit Date 03/02/24 And Number 32aa 991796 have changed my minor daughter's name from Ayesha Vn Telugu to Telugu Siddhi Vn. NT-32234
★I, Shaik Sameena Begum son/ daughter Meenakshi Pushottam Narkhede Age 49 Years, Address: Plot no 1 NP, Veera'S Arcade, Sri Sai Krishna Colony, Ramanthapur, Medchal - Malkajgiri 500013 Telangana has changed my Name from Minakshi Pushottam Narkhede to Shaik Sameena Begum. NT-808

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205